05ATP14_05ATP14.qxd 14-07-2025 PM 11:01 Page 1



కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న యువకునికి

## జనసేన పార్టీ ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న జనసేన మండల కన్వీనర్ సునీల్‌కుమార్

**యాడికి, జూలై 14 ప్రభాతవార్త**

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో నివాసముంటున్న బాబా ఫక్రుద్దీన్ కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యలతో గత మూడు నెలలుగా భాదపడు తున్నారు. ఈ విషయాన్ని జనసైనికులు మండల కన్వీనర్ సునీల్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం వైద్యం చేయించుకునేందుకు, ఇతర అవసరాలకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని గ్రహించిన సునీల్‌కుమార్ జనసైనికుల భాగస్వామ్యంతో ఆర్థికసాయం అందచేశారు. స్వయంగా బాబా ఫక్రుద్దీన్ స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి ప్రస్తుత ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యఖర్చుల కోసం 10 వేల రూపాయలను అందించారు. భవిష్యత్తులో కూడా పార్టీ తరుపున అండగా వుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జాకీర్, జనసేన కార్యదర్శిలు వెంకటేష్, మధుఆచారి, బాబు, రాజేష్, అబ్దుల్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**పుట్లూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని కడవకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం కాలనీవాసులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆద్వర్యంలో పంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కడవల్లులోని హైస్కూల్ ఏరియా కాలనీలో గత కొన్ని నెలలుగా తాగునీటి సమస్య ఎక్కువగా వుందన్నారు. దీంతో కాలనీవాసులతో కలిసి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్ గోపాల్‌యాదవ్, ఎన్.గోపాలకృష్ణలు తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను కోరారు. తాగునీటి సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈసందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడవకల్లు గ్రామ ప్రజలు పెద్దిరెడ్డి, మారుతి, కాలనీ వాసులు ఎర్రిస్వామి, రంగమ్మ, ఆలివేలమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరుని అలంకారంలో పరమేశ్వరుడు



**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం అర్ధనారీశ్వరుని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు అర్ధనారీశ్వరునిగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్‌నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మృతి చెందిన పెద్దరెడ్డి

**యల్లనూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిన రైతు పెద్దరెడ్డి (49) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. ఆదివారం రాత్రి తన తోటలో స్టార్టర్ ఫీజు పోయిందింది. ఫీజు వేసేందుకు స్టార్టర్ పెట్టను తీస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారులు బసిరెడ్డి, సాయినాథ్‌రెడ్డిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

**పుట్లూరు, జూలై 14 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 91 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, మొద్దుగాల్ల గంగాధర్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందా శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా నాగరంగయ్య

**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**



సిపిఐ పార్టీ తాడిపత్రి మండల కార్యదర్శిగా నాగరంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రంగప్ప కాలనీలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య ఆధ్వర్యంలో సిపిఐ మండల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శిగా నాగరంగయ్య, సహాయ కార్యదర్శిగా నారాయణరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి మండల కార్యదర్శిగా ఎన్నికైన నాగరంగయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో వుంటూ, ప్రజా సమస్యలు తెలుసుకొని, ఉద్యమాల రూపంలో ప్రభుత్వానికి తెలియచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే తనపై నమ్మకం వుంచి రెండవసారి సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టోపై సమావేశం

- హాజరైన శింగనమల వైసిపి ఇన్‌చార్జ్ శైలజానాథ్



సమావేశంలో మాట్లాడుతున్న శైలజానాథ్

**యల్లనూరు, జూలై 14 ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టినట్లు వైసిపి శింగనమల ఇన్‌చార్జ్ సాకే శైలజానాథ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్‌పిటిసి బోగతి ప్రతాప్‌రెడ్డి నివాసంలో రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. సంవత్సర కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను దగా చేసిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు తెలియచేసేందుకు రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు వల్ల జరిగిన నష్టాన్ని తెలియచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతి, వైసిపి నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, హరిచంద్రరెడ్డి, దొడ్లో సెటప్ప, జాఫర్, రామకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## సమాజ సేవకు మేము సైతం





విద్యార్థినులకు బకెట్లను అందజేస్తున్న ట్రస్ట్ సభ్యుడు

**తలుపుల, జూలై 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఉన్నత గురుకుల పాఠశాల యందు విద్యార్థులకు మదర్ తెరిసాస్ఫూర్తితో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచితంగా బకెట్లను పంపిణీ చేశారు. ట్రస్టు తరుపున విద్యార్థినులకు ఎలాంటి సమస్య వచ్చినా సహాయం చేయడానికి ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్టు సభ్యుడు మన్సూర్ తెలియజేశారు. ముఖ్యంగా మా ట్రస్టు పేద ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు క్రీడలు సైతం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు

## వర్షాభావంతో పంటను తొలగించిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

-తహశీల్దార్‌కు వైసిపి నాయకుల వినతి



తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న వైకాపా నాయకులు

**యాడికి, జూలై 14 ప్రభాతవార్త**

వర్షాభావంతో పంటను తొలగించిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మండల వైసిపి నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. మండలంలోని నిట్టూరు, చిక్కేపల్లి, కమలపాడు, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో రైతులు సాగుచేసిన ప్రత్తి పంట వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోవడంతో ఆయా రైతులు తమ పంటను తొలగించుకోవడం బాధాకరమైన విషయమన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం తరఫున ఆర్థిక వెసులుబాటు కల్పించాలని వారు కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, కన్వీనర్ సంజీవరాయుడు, పరిమి వెంకటనాయుడు, వెంకటరామిరెడ్డి, తదితరులు వున్నారు.

## కాకర్ల సరస్వతికి సన్మానం



కాకర్ల సరస్వతిని సన్మానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఉమెన్ పోర్ట్ అధ్యక్షురాలు కాకర్ల సరస్వతిని తాడిపత్రి పట్టణానికి చెందిన యువకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బింగి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాసేవలో భాగ్యస్వాములై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. మానవ హక్కుల పరిరక్షణ వాటి ప్రోత్సాహం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కాకర్ల సరస్వతిని అభినందించారు. సమాజంలో అనగారిని వర్గాలకు న్యాయం చేయడం కోసం కాకర్ల సరస్వతి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాతకోట బూత్ ఇన్‌చార్జ్ బబ్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి విశేషపూజలు

**పెద్దపప్పూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం విశేషపూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రంతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగును వేగవంతం చేయండి

-రాయలసీమ జోనల్ టిడిపి ఇన్‌చార్జ్ ఎల్‌ఐసి నరసింహులు



ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగవంతం చేయా లని రాయలసీమ టిడిపి జోనల్ ఇన్‌చార్జ్ ఎల్‌ఐసి నరసింహులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి, పుట్టపర్తి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కూటమి నాయకులు మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా ఒకవేళ లబ్ధిదారులకు అందకపోతే వారి కుటుంబానికి వెంటనే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని నరసింహులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, సీనియర్ నాయకులు మీ సేవ గోపాల్, టైలర్ రామాంజులు, నంజప్ప, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వల్లిపి క్రిష్టప్ప, పెరవండ్లపల్లి బూత్ కన్వీనర్ కిష్ట, కంచినగారిపల్లి అంజి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా వున్న జాతీయ ఉపాధి హామీ పథకం కూలీల పెండింగ్ బిల్లులు, హౌసింగ్ పెండింగ్ బిల్లులు లబ్ధి దారులకు తక్షణం మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీపతి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ మునెప్పకు వినతిపత్రం అందచేశారు. దీంతో స్పందించిన ఎంపిడిఒ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉప కార్యదర్శి పక్కీరప్ప, రామాంజులు, నాగమునెప్ప, వెంకటరమణ, అనిల్, కృష్ణమ్మ, గంగులమ్మ, రహమతల్లా, ఉపాధి కూలీలు, హౌసింగ్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త సి.కె చంద్రశేఖర్ మృతి



చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

**ఆమడగూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని నిలువురాతిపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త సి.కె చంద్రశేఖర్ (60) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన ఉపాధి కోసం బెంగళూరు వలస వెళ్లి వాచ్‌మెన్‌గా పని చేస్తూ కుటుంబానికి పెద్ద దిక్కుగా వుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. పార్టీ వీరాభిమానిగా వుంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆయన మృతి పట్ల పలువురు టిడిపి నాయకులు సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా వుండాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లి అన్ని రకాలుగా అండగా వుంటామని సహాయ సహకారాలు అందిస్తామని వారు కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.

## పలువురు బిజెపిలో చేరిక



బిజెపిలో చేరిన దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ తాడిపత్రి మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని నందలపాడుకాలనీకి చెందిన పలువురు సోమవారం బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన బిజెపి కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డిలు బిజెపిలో చేరిన పద్మావతి, రాధా, నాగలక్ష్మి, అమరావతి, గంగమ్మ, లక్ష్మీదేవి, ఆనందరెడ్డి, పందు, అంజి, నాగేంద్రలకు పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్‌రాజు, చెన్న రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అమరవాణి, విజయలక్ష్మి, భద్రయ్య, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చినగానిపల్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు

- పాల్గొననున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**ఆమడగూరు, జూలై 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని చినగానిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కోరారు.

## నేడు చింతకాయమందలో సుపరిపాలనలో తొలి అడుగు

- హాజరుకానున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**యల్లనూరు, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని చింతకాయమంద గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరుకానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, మాజీ జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట





పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు జూలై 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పా లపాటి దిన్ని ఆంజనేయ స్వామి దేవస్థానము నందు శ్రావణమాస మహోత్సవ ఉత్సవాలకు గాను ఆహ్వాన పోస్టర్లను సోమవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణ మాస ఉత్సవాలలను ఎంతో వైభవంగా జరిపించాలని. వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆలయ ఈవో మురళీకృష్ణ మండల కన్వీన రాజశేఖర్ బాబు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆర్ ఓ, ఆలయ అర్చకులు ఆంజనేయులు దాస్, నాగరాజు. రెడ్డప్ప. తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కమలమ్మ

తాడిపత్రి ఎంఇఒపై చర్యలు తీసుకోవాలని ఎస్‌సి (మాల) కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కొన్ని రోజుల క్రితం జరిగిన పేరెంట్స్ మెగా టీచర్స్ సమావేశానికి ఎంఇఒ ప్రోటోకాల్ పాటించకుండా తనను నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో కలెక్టర్ చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే విజయవాడలోనే ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎం నాయక్, ఎస్‌సి మాల కార్పోరేషన్ ఛైర్మన్‌కు లేఖను అందచేశారు.

ఫర్టిలైజర్ దుకాణాలపై

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

**కదిరి, జూలై 14 ప్రభాతవార్త**

ఎరువుల కొరత సృష్టించి రైతుకలు అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని, కదిరి వ్యవసాయశాఖ ఏడిఏ సనావుల్లా హెచ్చరించారు. సోమవారం కదిరి డివిజన్ పరిధిలోని తలుపుల, ఎన్‌పి కుంట మండల కేంద్రాల్లో ఎరువులు, పురుగుల మందుల దుఖానాలను విజిలెన్స్ అధికారులతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. తలుపుల మండల కేంద్రంలో 98.687 మెట్రిక్ టన్నులకుగాను 32,25,655 విలువగల ఎరువులను విక్రయించకుండా నిలుపుదల చేశారన్నారు. అలాగే ఎన్‌పికుంట మండల కేంద్రంలో 6.65 మెట్రిక్‌టన్నులు రూ.5,52,450 విలువగల ఎరువుల విక్రయాన్ని నిలుపుదల చేశామన్నారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ.. స్టాక్ రిజిస్ట్రార్‌లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని దుకాణాదారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని దుకాణాదారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు దుకాణాలను సీజ్ చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ శివన్న, ఏడిఏ, వ్యవసాయ అధికారి శ్రీహరినాథ్, లోకేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన కాకర్ల బ్రదర్స్



విద్యార్థులకు సామాగ్రి అందచేస్తున్న కాకర్ల సోదరులు

**తాడిపత్రిటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆవులతిప్పాయపల్లి వద్ద వున్న భగవాన్ శ్రీరమణ మహర్షి ఆశ్రమంలోని విద్యార్థులకు సోమవారం కాకర్ల బ్రదర్స్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కాకర్ల రంగనాథ్, కాకర్ల జగన్నాథ్, కాకర్ల రంగనాయకులు దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రి బాక్స్‌లు, క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే కాకర్ల రంగనాథ్ తల్లిదండ్రులు లేని 7 మంది పిల్లలను అడాప్ట్ చేసుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం పిల్లలకు తాగునీటి అసౌకర్యం వుందని తెలపగా కాకర్ల రంగనాథ్ బ్రదర్స్ దానిని బాగు చేస్తామన్నారు. పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## పశువుల నీటి కుంటను పరిరక్షించండి



అక్రమంగా మోటార్‌ను ఏర్పాటు చేసుకొని నీటిని తోడుతున్న దృశ్యం

**యాడికి, జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని పుప్పాల గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ గ్రామంలోని నీటి కుంటలోనీ నీటిని దేవేంద్ర అనే రైతు అక్రమంగా తమ సొంత భూమికి వాడుకుంటున్నాడని సోమవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. పుప్పాల గ్రామంలోని నీటి కుంట పశువుల దాహార్తిని తీరుస్తోందని, అలాంటి నీటి కుంట వద్ద దేవేంద్ర అనే ఓ రైతు కరెంటు మీటర్ బిగించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకొని ఆ నీటిని మోటర్‌తో తన సొంత భూమికి వాడుకుంటున్నాడన్నారు. అధికారులు పరిశీలించి అక్రమ కనెక్షన్లను తొలగించి తద్వారా మూగజీవాలకు అవసరమైన నీటి తొట్టిలోనీ నీరును పశువులకు వినియోగించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో దొడ్డి దేవేంద్ర, ప్రసాద్, లక్ష్మిరంగారెడ్డి, సుధాకర్, గంగరాజు, తదితరులు వున్నారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**తనకల్లు, జూలై 14 ప్రభాతవార్త**

తనకల్లు మండలం ఎగుతట్లిపల్లి గ్రామానికి చెందిన కుమార్ (60) అనే రైతు అప్పులబాధ భరించలేక మానసికవత్తిడికి గురై ఆదివారం సాయంత్రం క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించి బాధితున్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్‌ఐ గోపి తెలిపారు. సోమవారం మృతుని భార్య కమలశశికళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోపి తెలిపారు.

06ATP27_06ATP27.qxd 14-07-2025 PM 10:38 Page 1



## బదిలీపై వెళ్లిన, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం

### -రేణుమాకులపల్లి జెడ్పీ హైస్కూల్‌లో అట్టహాసంగా కార్యక్రమం



ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేణుమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర పాఠశాలలకు బదిలీ అయిన, కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు సోమవారం ఘన సన్మానం జరిగింది. పూర్వ సీనియర్ ఉపాధ్యాయులు ఎం.నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు గాయిత్రి (ఎస్‌ఏ మ్యాథమెటిక్స్), మురళి (ఎస్జీ టీచర్), పదోన్నతి పొందిన ఉషారాణి (ఎస్‌ఏ బీఎస్), ఆదిలక్ష్మి (ఎంటీఎస్), మునుపటి ప్రధానోపాధ్యాయులు సంజప్పతోపాటు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు సాకే భాస్కర్ (ఎస్‌ఏ బీఎస్), కె.దావుద్ (ఎస్‌ఏ మాథమెటిక్స్), లక్ష్మన్న (ఎస్‌ఏ ఇంగ్లీష్), సుమయ బేగం (ఎస్‌ఏ పీఎస్), వసంతమ్మ (పీఎస్ హెచ్‌ఎం), వరలక్ష్మి (ఎస్జీటీ), అనసూయదేవి (ఎస్జీటీ)లను శాలువాలుకప్పి పూలమాలతతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయురాలు ఉషారాణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నాగరాజు, గౌరిశంకర్, సునీత, అంగన్‌వాడీ కార్యకర్త నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి

### -కలెక్టర్, విచారణ కమిటీ అధికారికు విన్నవించిన డీజీహెచ్‌ఎస్‌ఎస్



కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త

డాక్టర్ల నిర్లక్ష్యంవల్ల చనిపోయిన డిగ్రీ చదువుతున్న యువకుడు మీనుగ రాజేష్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, విచారణ కమిటీ అధికారి భీమ్‌సేనాచారికు దళిత గిరిజన హక్కుల సాధనసమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ కోరారు. ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన 22 సంవత్సరాల వయసుగల యువకుడు



సర్వజన ఆసుపత్రి హెచ్‌డీఓ భీమ్‌సేనాచారికు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మీనుగ రాజేష్ కాలినొప్పితో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సకై ఈనెల 4వ తేదీన చేరి 5 రోజులకే చిన్న ఆపరేషన్ జరిగినతరువాత చనిపోయిన విషయంతెలిసిందే. బాధిత కుటుంబం డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే రాజేష్ మృతి చెందాడని ఆందోళన చేసిన క్రమంలో ఉన్నతాధికారులు ఘటనపై విచారణకుకమిటీను ఏర్పాటు చేయగా సోమవారం కమిటీ విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే విచారణకు హాజరైన మృతుని తల్లిదండ్రులు మీనుగ వెంకటేశు, లక్ష్మిదేవి, సోదరి సాయిజ్యోతి, సోదరుడు నరేష్ వాస్తవాలను వివరించారు. అనంతరం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ జిల్లా కలెక్టర్‌తోపాటు, విచారణ కమిటీ అధికారికు వినతిపత్రాలు అందజేశారు.

## నీటి సమస్యను తీర్చాలని తహశీల్దారుకు వినతి



వినతిపత్రం ఇసుతన్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

అగళి, జులై 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి మదర్‌ప్లాంట్ చెడిపోవడంతో మండలంలోని కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను ఎర్కొంటున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వైఎస్ఆర్‌సిపి నాయకులు తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడంతోపాటు నీటి సమస్యను పరిష్కరించాలని తహశీల్దారు సుబ్బారావుకు వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శ్రీనివాస్, సర్పంచు ముద్దరాజు, మధు, బసవరాజు, లింగరాజు, హనుమంతరాయప్ప, నాగరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ, మంజు తదితరులు వినతిపత్రాన్ని అందించారు.

## మండల వ్యాప్తంగా సూపర్‌గా సుపరిపాలన తొలి అడుగు

అగళి, జులై 14 ప్రభాతవార్త



ఇంటింటికీ కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతోపాటు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమాలను గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ కరపత్రాలను అందించి వివరిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం సూపర్‌గా జరుగుతోందని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి తెలిపారు. సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, ఇరిగేపల్లి గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపి మల్లేష్, మాజీ సర్పంచు లింగరాజు, బూత్ ఇన్‌చార్జ్ హరీష్ తదితరులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ఇచ్చారు. ఎంపిపి రేణుకా కామరాజు హనుమనపల్లిలో పాల్గొన్నారు. అదే విధంగా తొనసనపల్లిలో మాజీ ఎంపిపి నరసింహయ్య, నాయకులు తిప్పేస్వామి తదితరులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. తల్లికి వందనం, గ్యాస్ సిలెండర్లపై సబ్సిడీ, విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ, పాఠశాలలు తెలిసిన వెంటనే పుస్తకాలు, బ్యాగులు అందించడం, ఒకేసారి బకాయిలతోపాటు వృద్ధులకు, దివ్యాంగులకు రూ.1000 పెన్షన్ ఇవ్వడం, త్వరలోనే అన్నదాత సుఖీభవ కింద 20వేలు అందిస్తామని తెలిపారు.

## తాగునీటి సమస్యపై సమీక్ష

అగళి, జులై 14 ప్రభాతవార్త



తాగునీటి సమస్యపై సమీక్ష నిర్వహిస్తున్న జడ్పిటిసి

మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యపై జడ్పిటిసి ఉమేష్ ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మండలంలో నెలకొన్న సమస్యనువెంటనే పరిష్కరించడానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడామని తెలిపారు. అగళి సంత మార్కెట్‌లో ఉన్న మదర్‌ప్లాంట్ దగ్గర కొత్తగా రెండు బోర్లు తవ్వించి పైపులను సిద్ధం చేశామని, తాగునీటిని శుద్ధి చేయడానికి మెమోరీ అవసరమని, దానిని తప్పించడానికి ఏర్పాట్లు చేశామని, త్వరలోనే మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని జడ్పిటిసి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా బీరనపల్లి, అక్కక్కర దేవరపల్లి, మధూడిగొల్లహట్టి గ్రామాల్లో నూతనంగా బోర్లు తవ్వించడానికి నిధులు కేటాయించామని వాటిని కూడా తవ్విస్తామని తెలిపారు.

**అగళి మదర్‌ప్లాంట్‌కు రొళ్ల నుంచి మంచి నీరు సరఫరా అయ్యేవి, పైప్‌లైన్‌ను తొలగించడంతో అగళి మండలంలో తాగునీటి సమస్య :**

అగళి మదర్‌ప్లాంట్ ద్వారా 18 గ్రామాలకు ట్రాక్టర్లలో స్టీల్ ట్యాంకర్ల ద్వారా సిస్టన్‌లలోకి వదిలీ నీటిని సరఫరా చేసేవారు. అగళి చెరువులో తవ్వించిన నాలుగు బోర్లు నీళ్లు లేక ఎండిపోవడంతోపాటు సంత మార్కెట్‌లో సైతం రెండు బోర్లు ఎండిపోవడం మూలంగా నీటి సమస్య నెలకొంది. అందుకు ప్రత్యామ్నాయంగా మండల కేంద్రమైన రొళ్ల నుంచి అగళి మదర్‌ప్లాంట్‌కు నీటిని సరఫరా చేసేవారు. రొళ్లలో తాగునీటిని శుద్ధి చేయడానికి మరొక్కబోరును తవ్వించగా అందులో సంవృద్ధిగా నీరు పడ్డాయి. నూతన బోరుకు పైప్‌లైన్లను ఏర్పాటు చేసుకుని వారు నీటిని వాడుకుంటున్నారు. పాత పైప్‌లైన్‌ను తొలగించి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ద్వారా అగళి పైప్‌లైన్‌కు శుద్ధ నీరు సరఫరా నిలిచిపోయింది. అందుకే ఇబ్బందులు ఏర్పడ్డాయని, సత్వరమే నీటి సమస్యను పరిష్కరిస్తామని, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప తెలిపారు.

## పొలాలకు వెళ్లే రస్తా చూపించండి

రామగిరి, జులై 14 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మండలంలోని పోలేపల్లి, అక్కంపల్లి రైతులు తమ పొలాలకు వెళ్లే దారిని చూపించాలని గ్రీవెన్స్‌లో తహశీల్దారు రవికుమార్‌కు సోమవారం వినవిపత్రం అందించారు. పోలేపల్లి రగామానికి చెందిన రైతు ప్రభాకర్, చంద్రాయుడు తదితరులు రైతులు వచ్చి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. తమ పొలాల్లోకి పూర్వ నుంచి రస్తా ఉందని అయితే ఇప్పుడు కొందరు రస్తాకు అడ్డు వేశారని తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని అధికారుల దృష్టిలకి తెచ్చామని సరైన స్పందన లేకపోవడంతో తహశీల్దారు దృష్టికి తెచ్చామన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని రస్తాను ఏర్పాటు చేయించాలని వారు కోరారు.

## శిథిలావస్థలో ఉన్న పురాతనాలయాలను పునర్ నిర్మించండి

### తాసిల్దార్‌కి విన్నతిస్తున్న మానవ హక్కుల సంఘం నాయకులు

కొత్తచెరువు జులై 14 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న పలు పురాతనదేవాలయా లు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలని సోమవారం మానవ హక్కుల సంఘం అధ్యక్షులు ఎంవి పాపన్న గ్రామ ప్రజలు ఇంచార్జ్ తాసిల్దార్ బాలాంజనేయులుకి వినతి పత్రం అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ఆలయాలు ఎంతో వైభవంగా పూజలు నిర్వహించేవారు వాటిలో పురాతన ఆలయం ధర్మ గంట సోమేశ్వరాలయం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవాలయం తేరు సమీపంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం మేధర వీధిలో ఉన్న రామాలయం లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి జిల్లా దేవాదాయ శాఖ అధికారులు ఈ ఆలయాలు సమస్యలు ను ఉన్నత అధికారుల దృష్టికి తెలియపరిచి వాటిని పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బండ్లపల్లి రాజు నాగేంద్ర ప్రసాద్ పీ. ఆంజనేయులు బి చెన్నకేశవులు ఎన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీతో కాల్చుకొని సీఆర్పీఎఫ్ జవాన్ ఆత్మహత్య

కనగానపల్లి జూలై 14 ప్రభాతవార్త



సిఆర్పిఎఫ్ జవాన్ మురళి(ఫైల్ ఫోటో)

మండలంలోని శివపురం కొట్టాల గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ బోయ కంచుకుంట మురళి ( 30) తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు బంధువుల సమాచారం మేరకు చత్తీస్గఢ్ రాష్ట్రం రాయపూర్ నందు సీఆర్పీఎఫ్ లో 7 సంవత్సరాల క్రితం చేరి ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం డ్యూటీ లో ఉన్న మురళి తన గన్ తో కాల్చుకొని చనిపోయాడు. మృతునికి భార్య పావని తోపాటు ఒక సంవత్సరం బాబు 2 సంవత్సరముల పాప ఉన్నారు. మృతుని భార్య వారి పుట్టినిల్లు అయిన అనంతపురంలో నివాసం ఉంటున్నారు. మృతుడు మురళి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్

అమరాపురం జులై 14 ప్రభాతవార్త



మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమరాపురం మండల తహసిల్దార్ లక్ష్మీ నరసింహం ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించారు. వంటశాలను పరిశీలించడంతోపాటు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం ఇతర సామాగ్రి స్టాక్ వివరాలు మరియు విద్యార్థులకు ప్రతినిత్యం అందించాల్సిన మెనూ పైపలు సూచన సలహాలను ఏజెన్సీకి వివరించారు.అదేవిధంగా చేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

కనగానపల్లి జూలై 14 ప్రభాతవార్త

నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిల్ కుమార్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించండి - జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, జూలై 14, ప్రభాతవార్త



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని 61 ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీమాట్లాడుతూచట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందులో కుటుంబ కలహాలు, భూ సమస్యలు , సైబర్ మోసాలు, ఆస్థి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## స్మృతి వనం పనుల పరిశీలన

అమరాపురం జూలై 14 ప్రభాతవార్త



స్మృతి వనం పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు ఈనెల 16వ తేదీ బుధవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వాము లు ప్రహరీగోడ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటున్న దృశ్య పనుల పరిశీలనను స్థానిక తహసిల్దార్ లక్ష్మి నరసింహం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ టిడిపికన్వీనర్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు,జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, స్మృతి వనం అధ్యక్షుడు నారాయణ, కించప్ప, చెన్నప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, దళిత సీనియర్ నాయకులు ఆటో తిప్పయ్య, సేకునప్ప, శివరంమంజునాథ్, నాగరాజ్ తదితరులు పరిశీలించారు. పాల్గొన్నారు.

## బట్టి పట్ల చర్యలుండకుంటే.. శ్వాసకి శోకం తప్పదు!

### మాళాపురం బొగ్గుల బట్టిపై తక్షణ చర్యలు కోరుతూ తహశీల్దార్‌కు వినతి

విడపనకల్లు, జూలై 14, ప్రభాతవార్త :

మండలం మాళాపు రం గ్రామ ప్రజలు గత మూడు సంవత్స రాలుగా బొగ్గుల బట్టి నుండి వెలువడుతున్న కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చెందిన ఓబుళేశు అనే వ్యక్తి తహశీల్దార్‌కు సమర్పించిన వినతి పత్రంలో ఈ సమస్య తీవ్రతను వివరించారు. గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న 16 ఎకరాల విస్తీర్ణంలో



తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బొగ్గుల బట్టిని నిర్వహిస్తున్నారని, అక్కడ కంపచెట్లు, మొద్దులు కాల్చడం వల్ల దట్టమైన పొగ గ్రామాన్ని కమ్మేస్తోందని ఆయన తెలిపారు. ఈ పొగ పెట్రోల్ బంక్ నుండి గ్రామం వైపు, ప్రధాన రహదారి అంతటా విస్తరించి, ఆ దారిలోవెళ్లే ప్రయాణికులకు, గ్రామస్తులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా ఈ పొగ కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బొగ్గుల బట్టి నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని లేదా ఇతర ప్రాంతానికి తరలించాలని ఆయన తహశీల్దార్ ను కోరారు. ఈ కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు తగు చర్యలు తీసుకుంటారని మాళాపురం గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాజెక్టు కార్యదర్శి ఆకస్మిక మృతికి ఘన నివాళి

బత్తలపల్లి, జూలై 14 ప్రభాతవార్త

అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి వాసంతి ఆకస్మిక మృతికి సిఐటియు ఆధ్వర్యం లో నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. సోమవారం గ్రామానికి చేరుకున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా నాయకులు జేవి



వాసంతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు



మట్టి ఖర్చుల కోసం ప్రభుత్వ సాయం అందజేస్తున్న సిడిపిఓ సరస్వతి

రమణ సిఐటియు బత్తలపల్లి మండల కన్వీనర్ నరసింహులు, ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, ఉపాధ్యక్షులు ఏ మారుతి తదితరులు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ గా పనిచేస్తూనే యూనియన్ కార్యదర్శిగా ఉంటూ కార్మికుల సమస్యలకోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఘనత వాసంతి దన్నారు.కార్మికులకు అండదండలుగాఉంటూ వారిసమస్యలపరిష్కారానికి ముందుండి సిఐటియు ఆధ్వర్యంలో అనేకరకాల పోరాటాలు నిర్వహించిన ఘనత కామ్రేడ్ వాసంతికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా వాసంతి అనారోగ్యంకోసం అయిన అప్పులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెల్లించాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం సహకరించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ అంగన్వాడీ లీడర్లు రజిత, అలివేలమ్మ, రజియా ,సిపిఐ నాయకులు బండల వెంకటేష్, రామకృష్ణ తదితరులు గ్రామానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.

**వాసంతి మృతి తీరనిలోటు :** యర్రాయపల్లి అంగన్వాడీ కార్యకర్త, ఐసిడిఎస్ బత్తలపల్లి ప్రాజెక్టు కార్యదర్శి వాసంతి మృతి చెందడం బాధాకరమని సిడిపిఓ సరస్వతి అన్నారు. సోమవారం గ్రామానికి చేరుకున్న సిడిపిఓ వాసంతి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మట్టి ఖర్చులకోసం ప్రభుత్వంఅందించే రూ. 15వేలను వాసంతిభర్త నారాయణస్వామికి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాసంతి ప్రాజెక్టులో అందరితోనూ కలివిడిగా ఉంటూ, అధికారులతోను తలలో నాలుకలా ఉండేదన్నారు. వాసంతి మృతి తీరని లోటు అన్నారు. ఆమె వెంట సూపర్వైజర్ దేవమణి, పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు

రామగిరి, జులై 14 ప్రభాతవార్త

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం రామగిరి మండలం పేరూరు గ్రామం 208 బూత్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తరపున వారికి అందిన సహాయంను తెలియపరచి, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తరపున వారికి అందించే సంక్షేమ పథకాల గురించి తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ఆయకట్ట చైర్మన్ లక్ష్మినారాయణ రెడ్డి, కో క్లస్టర్ చిత్రంజన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డే సుబ్బు, యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దాదాపీరా, కో కన్వీనర్ బెస్త మల్లికార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డే కన్నా, యానిమేటర్ సుబ్రహ్మణ్యం, వడ్డె రాజా ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## 16న సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ -టిడిపి నాయకులు



బస్టాండ్ పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం జూలై 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం బస్టాండ్ నందు ఎంపీ గ్రాంట్ క్రింద 50 లక్షలతో సిసి రోడ్డు ఏర్పాటుకు ఈ నెల 16న బుధవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మజీం కన్వీనర్ శివ రుద్రప్ప, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ సుపరిపాలనలో ఏడాది తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడానికి విచ్చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామీలు స్థానిక నాయకులు ప్రజల విన్నపం మేరకు పడితే చాలు బురద మయంగా మారుతున్న బస్టాండ్ లో సిసి రోడ్డు నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే, ఎంపీ ,మాజీ ఎమ్మెల్సీలకు విన్నవించడంతో 50 లక్షల రూపాయలు నిధులు ఎంపి గ్రాండ్ కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు ఇంజనీర్ పరిశీలించినట్లు అన్ని తెలిపారు.స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు,తదితరులు భూమి పూజ కార్యక్రమం లో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

## అంబేద్కర్ కాలనీలో విద్యుత్ వివాదం

### ఆకస్మిక కనెక్షన్ల తొలగింపు, రసీదుల్లేని వసూళ్లు, జాతీయ రహదారి దిగ్బంధం



జాతీయ రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

విడపనకల్లు జూలై 14 ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో సోమవారం విద్యుత్ అధికారులు చేపట్టిన బకాయిల వసూలు ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వ పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నప్పటికీ, అంతకుమించి వినియోగించిన వినియోగదారులు మొత్తం బకాయిలు చెల్లించాలంటూ అధికారులు ఒత్తిడితెచ్చారు. బకాయిల చెల్లింపునకు గడువుకోరిన కాలనీవాసుల అభ్యర్థనలను విస్మరించి, అధికారులు ఏకపక్షంగా విద్యుత్‌కనెక్షన్లను తొలగించారు. అధికారులచర్యలతో ఆగ్రహించిన అంబేద్కర్ కాలనీవాసులు జాతీయ రహదారి 42 పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, తమపై ఈ విధంగా ఒత్తిడి తేవడం అన్యాయమని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కొందరు విద్యుత్ అధికారులు కాలనీ వాసులు వద్ద నుండి డబ్బులు తీసుకున్నప్పటికీ రసీదులు ఇవ్వలేదని ఆరోపించారు. సమాచారం అందుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్ ఖాజాహుస్సేన్ బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో మాట్లాడారు. అయితే, విద్యుత్ శాఖ ఏఈ స్వయంగా వచ్చి తొలగించిన తమ కనెక్షన్లను పునరుద్ధరిస్తేనే రోడ్డుపై నుండి వెళ్తామని కాలనీ వాసులు భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం ఎస్సై, విద్యుత్ ఏఈతో సంప్రదించి, గంటల వ్యవధిలోనే కనెక్షన్లను పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు శాంతించారు. దీంతో జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయం తొలగి సాధారణ స్థితి నెలకొంది. ఈ రసీదులు లేని వసూళ్ల ఆరోపణలపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## మన రక్షణ మన చేతుల్లోనే

### -శక్తి యాప్ వినియోగంపై కళాశాల విద్యార్థులకు అవగాహన

### -ఎస్ఎపిఎస్ జూనియర్ కళాశాలలో...శక్తి టీం స్పెషల్ ప్రోగ్రాం

గోరంట్ల, జూలై 14 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

గోరంట్ల పట్టణంలోని ఎస్ఎపిఎస్ జూనియర్ ఎయిడెడ్ కళాశాల ఆవరణలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ నేతృతంలో శక్తి టీం శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శక్తి టీం ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌నాయక్, రేణుకమ్మ, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ అత్యవసర నెంబర్లు అయిన 100,112, 181, 1098, 1930ను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై విద్యార్థులకు వివరించారు. సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టం, చైల్డ్ లేబర్ యాక్ట్ వంటి వాటిపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామాంజనేయులు, రమేష్, జ్ఞాన కళావతి, చంద్రశేఖర్, ప్రభాకర్, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగిన పెద్ద సరిగెత్తు

## -నేడు పీర్ల అగ్నిగుండ ప్రవేశం, జలధి

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త



ఉరవకొండలో కొలువైన చిన్న లాలుస్వామి పీర్లు

ఉరవకొండ ప్రాంతంలో చిన్న పీర్ల పండుగ వైభవంగా జరుగుతోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక చోట్ల పీర్ల చావిళ్లతోపాటు వీధివీధిన తడికెలతో శిబిరాలు ఏర్పాటు చేసి పీర్లను కొలువుదీర్చిన విషయం తెలిసిందే. పెద్ద పీర్ల పండుగకు ఎంతమాత్రం తగ్గకుండా స్థానికులు, ముఖ్యంగా యువత పండుగలో పాలు పంచుకొంటూ పీర్ల చావిళ్లను సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద సరిగెత్తు సందర్భంగా సోమవారం భక్తులు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య పీర్ల చావిళ్లకు వెళ్లి పానకాలు సమరి ్పంచి, చక్కెర తులాభారాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని స్థానిక 4వ వార్డులోని పీర్ల చావిడిలో చిన్న లాలుస్వామి పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడానికి ఎగబడ్డారు. మంగళవారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండ ప్రవేశం జరుగనుండగా అదేరోజు సాయంత్రం పీర్లు జలధికి తరలనున్నాయి.

# ఫిట్‌నెస్‌లేని బస్సులు నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

## -జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు



జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఫిట్‌నెస్‌లేని బస్సులను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున ్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదరి ్శ తగ్గుపర్తి చందు విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ మేరకు ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తగ్గుపర్తి చందు మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల వారు పాఠశాలలకు విద్యార్థుల రాకపోకల కోసం కండీషన్లో లేని బస్సులను వినియోగిస్తున్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం సంగమేశ్వర పాఠశాలకు సంబంధించిన బస్సు కండీషన్ సరిగ్గా లేకపోవడంతోనే 11వ తేదీన శుక్రవారం ఉదయం విద్యార్థులను తీసుకొస్తున్న సమయంలో స్టీరింగ్ రాడ్ విరిగిపోయి రోడ్డు పక్కన గుంతలోకి దూసుకెళ్లిందన్నారు. సదరు బస్సు కండీషన్‌లో లేకపోగా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండటంతో ఈ ప్రమాదం జరిగిందని అయితే ప్రమాదం నుంచి అదృష్టవశాత్తు విద్యార్థులు సురక్షితంగా బయటపడటం ఊపిరి పీల్చుకోవాల్సిన విషయమన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ట్రావెలింగ్ ఫీజులు వేలాది రూపాయలు వసూళు చేసుకొంటూ ఫిట్‌నెస్‌లేని డొక్కు బస్సుల్లో రాకపోకలు సాగిస్తూ మోసం చేస్తూ విద్యార్థుల ప్రాణాలను గాల్లో పెడుతున్నారన్నారు. ఆర్టీవో అధికారులు కండీషన్లో లేని బస్సులకు కూడా అనుమతులు ఇస్తున్నారని ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నాయకులు బాబు, భార్గవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా శిక్షార్హమైన నేరం

## -రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా శిక్షార్హమైన నేరమని సీహెచ్‌వో నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ పర్యవేక్షణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు తల్లిదండ్రులు అబ్బాయిల మీద మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఆడశిశువు అని తెలిస్తే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరిత్యా నేరమన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయసు నిండిన తరువాతే పెళ్లిళ్లు చేయాలని అంతకంటే తక్కువ వయసులో పెళ్లిళ్లు చేస్తే వారి భవిష్యత్తు పాడవుతుందన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల తల్లితోపాటు పుట్టిన బిడ్డ కూడా అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మానసిక, శారీరక అనారోగ్యంతోపాటు తొందరగా వృద్ధాప్యం మీద పడటం, పిల్లలు అనారోగ్యంతో పట్టడం, పుట్టాల చనిపోవడం లాంటివి సంభవిస్తాయన్నారు. తల్లిదండ్రులు ఎవరైనా బలవంతపు బాల్య వివాహాలు చేస్తుంటే 1098 నంబర్‌కు ఫోన్‌చేసి సాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఆకస్మిక తనిఖీ

గుంతకల్లు, జూలై 14 ప్రభాతవార్త



కుట్టు మిషన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్‌లు ఆకస్మిక తనిఖీ చేశారు. శిక్షణ ఎలా ఇస్తున్నారో మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాజరు శాతాన్ని పరిశీలించారు. మహిళలకు 75 శాతం హాజరు ఉంటేనే ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలు సక్రమంగా హాజరై శిక్షణ తీసుకోవాలని వారు సూచించారు.

# 7 నిమిషాల్లో రూ.7 లక్షలు మాయం

## -గోరంట్ల పోలీస్‌స్టేషన్ సమీపంలో బరితెగించిన దొంగలు
## -కారు అద్దాలు పగలగొట్టి....రూ.7 లక్షలు అపహరణ
## -సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోరంట్ల సిఐ బోయ శేఖర్, పెనుగొండ డిఎస్‌పి నర్సింగప్ప



అద్దాలు పగలగొట్టిన కారు ఇదే



వివరాలు వెల్లడిస్తున్న బాధితుడు



ద్విచక్రవాహంలో పరారవుతున్న అనుమానితులు

గోరంట్ల, జులై 14 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని ప్రధాన రహదారి వాసవి టెంపుల్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో సోమవారం భారీ చోరీ ఘటన చోటుచేసుకుంది. గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన వసంతరావు పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంకులో ఉదయం 11.30 గంటల సమయంలో వ్యక్తిగత అవసరాల నిమిత్తం 7 లక్షలు డ్రా చేసుకున్నారు. అనంతరం తనతో పాటు తన కుమారుడు నాగతేజ, తమ్ముడు రామచంద్రరావులతో కలసి వివాహ కార్యక్రమానికై పట్టణంలోని వాసవి మహల్‌ను పరిశీలించడానికి అక్కడికి చేరుకున్నారు. కళ్యాణ మండపం బయట కారు లాక్ చేసి బ్యాంకులో డ్రా చేసిన డబ్బులు అందులోనే వుంచి లోపలికి వెళ్ళారు. దాదాపు పది నిమిషాలు అనంతరం బయటికి వచ్చి చూసేసరికి కారు అద్దం ధ్వంసం చేసి కారులోని బ్యాగులో వున్న డబ్బును అపకరించినట్లు గుర్తించి బాధితుడు వసంతరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పోలీసులు నిందితుల కోసం వేట ప్రారంభించారు.

**సోషల్ మీడియాలో దుండగుల ఫోటోలు :**

దుండగులు కారులోని డబ్బును చోరీ చేసి పరారయ్యే సమయంలో ఆ ప్రాంతంలో వున్న ఒక వ్యక్తి తన మొబైల్ ద్వారా ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంలో అనుమానితంగా పారిపోతున్న ఫోటోలను తీయడంతో స్థానిక సిఐ బోయ శేఖర్ తన బృందంతో ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. సమాచారం తెలుసుకున్న పెనుకొండ డిఎస్‌పి నర్సింగప్ప జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# ఆటో బోల్తా - ఒకరి మృతి

## -నలుగురికి గాయాలు

గుత్తి, జూలై 14 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యక్తి

గుత్తి ఆర్ఎస్ నుండి గుత్తికి ఆటో వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడడంతో ఒక వ్యక్తి మరణించగా మరో నలుగురు గాయాల పాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి ఆర్ఎస్ నుండి ఆటో వస్తుండగా లక్ష్మమ్మ గుడి సమీపంలో కుక్క అడ్డం రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎరుకులప్ప (70) అనే వ్యక్తి అదనపు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనలో గాయపడిన విజయ లక్ష్మి, వీరభద్రప్ప, రాజకుమార్, రాజు, తిప్పమ్మలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఎం ధర్నా




సిపిఎం కార్యకర్తలు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 14 ప్రభాతవార్త

ప్రజలపై ఇప్పటికీ ప్రభుత్వం అదనపు చార్జీల పేరిట విద్యుత్ బిల్లులు రూపేనా వందలాది రూపాయల అదన భారం మోపుతోందని, ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల పేరిట ప్రజానీకంపై భారం మోపడం సమంజసం కాదంటూ సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయం, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద కార్యకర్తలు ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హయాంలో ఇచ్చిన హామీలను గుర్చుంచుకుని ప్రజలను విద్యుత్ చార్జీల భారం నుండి రక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నిర్మల, రామకృష్ణ, రేణుక, మల్లికార్జున, మల్లేష్, రమేష్, అశోక్, చందు, నారాయణస్వామి, భావమ్మ, రెడ్డమ్మ, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసం నుండి రికవరీ

చిలమత్తూరు, జూలై 14 ప్రభాతవార్త



రీఫండ్ అయిన పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

మండలంలోని మదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏ.రామిరెడ్డి అనే వ్యక్తికి చెందిన ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్ నుండి ఈ నెల 2వతేదీన 12,400 రూపాయలను సైబర్ మోసగాళ్ళు అక్రమంగా డెబిట్ చేశారు. దీంతో బాధితుడు స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్ బి.హరికృష్ణ సూచనలతో 1930కు కాల్ చేసి సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం చిలమత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేసి, అవసరమైన సహాయాన్ని పొందాడు. ఈ నేపథ్యంలో ఆదివారం మొత్తం తిరిగి రీఫండ్ కావడంతో బాధితుడు హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, సైబర్ క్రైమ్ విభాగం, సిఎఫ్ఎల్ గోరంట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కులాలు,మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతున్న కూటమి...!

## అమరావతి అభివృద్ధి పేరుతో వేలకోట్లు వృధా చేస్తున్నారు...!

ధర్మవరం,జులై14(ప్రభాతవార్త)



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ కార్యక్రమాన్ని సోమవారం ధర్మవరం పట్టణం గాంధీనగర్ లోని శ్రీ మారుతీ రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతిరెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన 13 నెలలు పూర్తికావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నాడో ప్రతిఒక్కరికి అర్థమయ్యేలా చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్క గడపకి వెళ్లేలా చంద్రబాబు ప్రజలకు ఎంత బాకీ ఉన్నాడు వారే స్వయంగా తెలుసుకునేలా చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ విధానాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో దిగువశ్రేణి నాయకులకు,కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. అమలు కాని హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసమే ప్రజల మధ్య ఐక్యతను దూరం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎక్కడ కూడా శాశ్వత కార్యక్రమాలు గాని శాశ్వత పనులు గాని ఏవీ చేయకుండా తాత్కాలిక సర్దుబాటు మాత్రమే చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. చంద్రబాబు లాగా అబద్ధాలు చెప్పలేకపోవడంతోని అధికారం చేపట్టలేకపోయామన్నారు. రాష్ట్రం నలుమూలల అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సింది పోయి కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో వేల కోట్ల డబ్బులు అమరావతిలో ఖర్చు చేసి వృధా చేస్తున్నారన్నారు. అంతేకాకుండా అనవసర ఖర్చులు చూపించి కోట్ల డబ్బులు దోచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి , శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం

పుట్టపర్తి టౌన్, జులై 14, ప్రభాతవార్త

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆగదని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం సమ్మెలో భాగంగా రెండవ రోజు మున్సిపాలిటీ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆఫ్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, 62 ఏళ్ల రిటైర్మెంట్ పెంచాలని, హెల్త్అలవెన్స్, రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని, ప్రమాద బీమా 10లక్షలు అమలుచేయాలని, రిటైర్మెంట్ తర్వాత కారుణ్య నియామకంలో భాగ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్, పెదపల్లి బాబా, ఇంజనీరింగ్ యూనియన్ కార్మికులు రమణ, రమేష్, గణేష్, రామదాసు, గంగాధర్, శివ, సాయినాథ్, సద్దాం, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పావగడలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

పావగడ, జులై 14 ప్రభాతవార్త



తహాశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

పావగడ తాలూకా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత వారం రోజుల క్రితం సబ్‌రిజిస్టర్ అధికారి రాధమ్మ, కొందరి మధ్య జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కొందరు అమానుషంగా మాట్లాడిన వీడియో వైరల్ అయిందని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాలూకా బిజెపి అధ్యక్షులు అశోక్‌ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాహాశీల్దార్ వరదరాజులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి, మంజునాథ్, రంగనాథ్, కాంతరాజు, బాలరాజు తదితరులున్నారు.

# దేవనహళ్లి వ్యవసాయ భూసేకరణ వెంటనే రద్దు చేయండి


## సీ.ఎం.కు కుమార్ సమతల డిమాండ్

బళ్లారి, జూలై 14 ప్రభాతవార్త

దేవనహళ్లి వ్యవసాయ భూసేకరణను వెంటనే నిలిపివేయాలనిసీఎం సిద్ధరామయ్య రైతులకు అన్యాయం చేయరని దేవనహళ్లి రైతులకు, రాష్ట్ర ప్రజలకు రేపు శుభవార్త అందుతుందని ఎద్దెలు కర్ణాటక సంఘటనే నాయకుడు కుమార్ సమతల విశ్వాసం వ్యక్తం చేశారు. పత్రిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం కంపెనీ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వైఖరి తీసుకుంటే, అది అతిపెద్ద నమ్మక ద్రోహం అవుతుంది. దీనికి కాంగ్రెస్ పార్టీ పెద్ద మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. దానిలో ఎటువంటి సందేహం లేదన్నారు. దేవనహళ్లి సమీపంలోని చన్నరాయపట్నం మరియు చుట్టుపక్కల 13 గ్రామాల భూమిని స్వాధీనం చేసుకోవాలని మొదట నోటీసు జారీ చేసింది బిజెపి ప్రభుత్వమే. ఆ సమయంలో, కాంగ్రెస్ దానిని వ్యతిరేకించింది. సిద్ధరామయ్య స్వయంగా వెళ్లి వాగ్దానం చేశాడు. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత, కాంగ్రెస్ బిజెపి వారసత్వాన్ని ఉపయోగిస్తోంది. వారు కంపెనీల కోసం వాదిస్తున్నారు . ప్రజలు తెలివితక్కువవారు కాదు, వారు ప్రతిదీ గమనిస్తున్నారు. ఖీముఖ్యమంత్రి సిద్ధరామయ్య రైతులను మోసం చేయరు, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, చివరికి ఆయన రైతులపరంగా అనుకూల వైఖరిని తీసుకుంటారు మరియు కర్ణాటకలోని అన్ని ప్రజా ఉద్యమాల ఉమ్మడి స్వరానికి విలువ లభిస్తుందిఖీ అనే అంచనాపై ఇప్పటివరకు పోరాటం ఆధారపడింది. రేపు, సిద్ధరామయ్య కంపెనీ లాబీకి తలొగ్గి రైతులకు న్యాయం చేయడానికి వెనుకాడితే, ప్రభుత్వానికి దెబ్బ తగులుతుంది, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజా అనుకూల ఇమేజ్ పోతుంది మరియు కాంగ్రెస్ వ్యతిరేక పోరాటం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వీస్తుంది. ఇది జాతీయ స్థాయికి కూడా వ్యాపిస్తుంది. దీని వేడి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను కూడా తాకుతుందని ఆయన అన్నారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంగనకల్లు కృష్ణప్ప, లతీఫ్, మునీర్, మోహన్, దివాకర్, మాజీ సైనికులు డ్డి ప్రహ్లే రెడ్డి, లక్ష్మణ్, ఈశ్వర్‌రెడ్డి తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన బెలుగుప్ప జడ్పీ హైస్కూల్ విద్యార్థిని మధుశ్రీ....

బెళుగుప్ప, జూలై 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తలారి మధుశ్రీ రెండవ విడుతలో ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. టి.మధుశ్రీ 2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 569/600 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్‌గా నిలిచింది. అయితే ఆదివారం రెండవ విడత ట్రిపుల్‌ఐటీకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో ట్రిపుల్ ఐటీ ఒంగోలుకు ఎంపికైయ్యింది. ఇంటర్ విద్యతోపాటు బీటెక్ కలిపి ఆరేళ్లపాటు విద్యను అభ్యసిస్తుందన్నారు. ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన టి.మధుశ్రీని డివైఈఓ మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు అభినందించారు.

# గడువులోపు వాతావరణ బీమా ప్రీమియం చెల్లించండి..!

ధర్మవరం రూరల్ జూలై 14 ప్రభాతవార్త



రైతులకు బీమా సమాచారాన్ని తెలుపుతున్న ఏడి లక్ష్మానాయక్

గడువులోపు వాతావరణ బీమా ప్రీమియం రైతులు చెల్లించుకోవాలని డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ని రైతులు బత్తాయి, వేరుశనగ, దానిమ్మ, పత్తి ,టమోటా పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం వర్తించడం జరుగుతుంది. వాటికి సంబంధించిన ప్రీమియం చెల్లించుటకు ఆఖరి తేదీ 15 లోపు చెల్లించి వాతావరణ బీమా పొందాలని ఆయన తెలిపారు. ఎకరాకు బత్తాయికి 2783, వేరుశనగకు 648, దానిమ్మకు 3796 ,పత్తికి 1923 టమోటాకు 1619 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలియజేయడం జరిగింది.

# ఉపాధ్యాయులు 9 గంటలకే బయోమెట్రిక్ హాజరు వేయాలి

## - ఎంఇఓ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ భాస్కర్

అగళి, జులై 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి ఎమ్మార్సి భవనంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశానికి ఎంఈఓ-1 భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయులు సైతం 9 గంటలకే బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల హాజరు కూడా ఉదయం 9:30 గంటలకు వేయాలన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా వండి వార్చుతున్నారా లేదా అని ప్రదానోపాధ్యాయులు పరిశీలించాలని, స్టూడెంట్స్ కిట్స్ సరిగా అందాయా లేదా, అన్ని స్కూళ్లకు ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు. స్టూడెంట్స్ కిట్స్ అన్ని స్కూళ్లకు పంపిణీ చేసినట్లు పిల్లలు, తల్లిదండ్రుల వేలి ముద్రలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, 45 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏమైనా తిట్టు..తీరు మారితే ఒట్టు..!!

## -రోజుల తరబడి లీక్ అవుతున్న నీరు
## - పట్టించుకోని అధికారులు



సంతోష్‌నగర్‌లో పైప్‌లైన్ లీకేజీ అవుతున్న దృశ్యం

గుంతకల్లు, జూలై 14 ప్రభాతవార్త

మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చాలా రోజులుగా పట్టణంలో నీటి సరఫరా సక్రమంగా లేదు. వారానికి ఒకసారి వచ్చే నీళ్లు కూడా రంగు మారి కలుషితంగా వస్తున్నాయని పట్టణ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. 14వ వార్డు పరిధిలోని సంతోష్‌నగర్‌లో పైపులైన్ దాదాపు రెండు నెలలుగా లీకేజీ అవుతున్నా పట్టించుకోకపోవడమే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. తమ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా వున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు. తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కావడంవల్ల నీళ్లు సక్రమంగా రావడం లేదంటున్నారు. ప్రధానంగా పైపు లీకేజీ కావడంతో మంచినీటి పైపుల్లోకి డ్రైనేజీ నీరు చేరి ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం వుంది. అయినా అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని కాలనీ వాసులు శాపనార్థాలు పెడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీని ప్రభాతవార్త వివరణ కోరగా నాకు తెలియదని ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

